# వీసీ వచ్చేశారు..


ప్రొఫెసర్ అక్బర్ అలీఖాన్

డిచ్‌పల్లి, న్యూస్‌లైన్ : తెలంగాణ యూనివర్సిటీ వైస్‌చాన్స్‌లర్(వీసీ)గా ప్రొఫెసర్ అక్బర్ అలీఖాన్‌ను ప్రభుత్వం శుక్రవారం నియమించింది. తేయూ తొలి వీసీ ప్రొఫెసర్ కాశీరాం 2009 నవంబర్ 3న పదవీ విరమణ చేసిన తర్వాత ప్రొఫెసర్ లింగమూర్తి (కేయూ వీసీ), ప్రొఫెసర్ తిరుపతి రావు (ఓయూ వీసీ) ఇన్‌చార్జిలుగా విధులు నిర్వహించారు. ప్రస్తుతం ఇన్‌చార్జి వీసీగా వ్యవహరిస్తున్న ప్రొఫెసర్ గోపాల్‌రెడ్డి(పాలమూరు యూనివర్సిటీ ) ఈ నెల 27న పదవీ విరమణ పొందనున్నారు. ప్రభుత్వం తెలంగాణ యూనివర్సిటీతో పాటు ఉస్మానియా, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలకు వీసీలను నియమించింది. ఉస్మానియా యూనివర్సిటీలో కామర్స్ విభాగాధిపతిగా పనిచేస్తున్న ప్రొఫెసర్ అక్బర్ అలీ ఖాన్‌కు సుమారు 30 సంవత్సరాల బోధనానుభవం ఉంది. గతం లో ఓయూ కామర్స్, మేనేజ్‌మెంట్ కళాశాల ప్రిన్సిపాల్‌గా, హెచ్‌వోడీగా, బీవోఎస్ చైర్మన్‌గా, ఎన్‌ఎస్‌ఎస్ కో-ఆర్డినేటర్‌గా విధులు నిర్వహించారు. అమెరికాలోని విస్కాన్సిన్ యూనివర్సిటీలో కామర్స్ విభాగంలో కొంతకాలం విధులు నిర్వహించారు. జాతీ య, అంతర్జాతీయ జర్నల్స్‌లో ఆయన రాసిన దాదాపు 100 పరిశోధనాత్మక వ్యాసాలు ప్రచురితమయ్యాయి. సీనియర్ విద్యావేత్తగా, వివిధ అధికార పదవులలో ఉస్మానియా యూనివర్సిటీకి ఆయన విశేష సేవలందించారు. 1955 నవంబర్ 11న జన్మించిన ప్రొఫెసర్ అక్బర్ అలీఖాన్ కరీంనగర్ జిల్లాకు చెందిన అప్పటి డిప్యూటీ డీఈవో హోష్దార్‌ఖాన్ కుమారుడు. శనివారం 11 గంటలకు ఇన్‌చార్జి వీసీ నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించనున్నట్లు యూనివర్సిటీ వర్గాలు తెలిపాయి.

# ముగ్గురు వీసీలు ఖరారు

## ఓయూ వీసీగా సత్యనారాయణ

- తెలంగాణకు మహ్మద్ అక్బర్ అలీఖాన్, అంబేద్కర్ ఓపెన్ వర్సిటీకి ప్రకాశ్
- 17 వర్సిటీల్లో వీసీల నియామకాలకు కసరత్తు.. ఇంటర్వ్యూ విధానం ఎత్తివేసే యోచనలో సర్కారు


సత్యనారాయణ


అక్బర్ అలీఖాన్


ప్రకాశ్

హైదరాబాద్, న్యూస్‌లైన్: కొద్దినెలలుగా విశ్వవిద్యాలయాల్లో వీసీ
పదవులు ఖాళీగా ఉన్నాయంటూ వస్తున్న వార్తలపై ప్రభుత్వం ఎట్టకే
లకు స్పందించింది. ఇందులో భాగంగా ఉస్మానియా, తెలంగాణ,
డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ వర్సిటీలకు గవర్నర్ శుక్రవారం కొత్త
వీసీలను నియమించారు. ఈ మేరకు ఉన్నత విద్యాశాఖ ఉత్తర్వులు
జారీ చేసింది. ఉస్మానియా వర్సిటీకి ప్రొ. శిరిసాని సత్యనారాయణ,
ఓపెన్ వర్సిటీకి ప్రొ.పి.ప్రకాశ్, నిజామాబాద్‌లోని తెలంగాణ వర్సి
టీకి ప్రొ. మహ్మద్ అక్బర్ అలీఖాన్‌లు ఉపకులపతులుగా నియమితు
లయ్యారు. వీరంతా మూడేళ్ల పాటు ఈ పదవిలో కొనసాగుతారు.
ఉస్మానియా వర్సిటీ 23వ వీసీగా నియమితులైన ఎస్.సత్యనారా
యణ ఖమ్మం జిల్లా ఇల్లందు ప్రాంతానికి చెందిన వారు. గత రెండే
ళ్లుగా రాజీవ్‌గాంధీ వర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ రిజిస్ట్రార్‌గా వ్యవ
హరిస్తున్నారు. అలాగే ఉస్మానియా కెమిస్ట్రీ విభాగంలో సీనియర్
ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. 2006 నుంచి 2009 వరకు
నిజాం కళాశాల ప్రిన్సిపాల్‌గా, 2002 నుంచి 2006 వరకు పీజీ అడ్మి
షన్స్ డైరెక్టర్‌గా, 2000 నుంచి 2002 వరకు అకడమిక్ ఆడిట్‌సెల్
జాయింట్ డైరెక్టర్‌గా పలు హోదాల్లో బాధ్యతలు నిర్వర్తించారు.
1989 నుంచి 93 వరకు అమెరికాలో విజిటింగ్ ప్రొఫెసర్‌గా పనిచే
శారు. ఈయన రాసిన 98 పరిశోధన పత్రాలు జాతీయ, అంతర్జా
తీయ మేగజైన్‌లలో ప్రచురితమయ్యాయి. ఓపెన్ యూనివర్సిటీ
వీసీగా నియమితులైన ప్రొఫెసర్ పి.ప్రకాశ్ ప్రస్తుతం యూజీసీలో
అదనపు కార్యదర్శిగా పనిచేస్తున్నారు. మూడేళ్ల క్రితం హైదరాబాదు
లోని మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ వర్సిటీ రిజిస్ట్రార్‌గా వ్యవహ
రించారు. ప్రకాశ్ కరీంనగర్ జిల్లాకు చెందినవారు. తెలంగాణ వర్సిటీ
వీసీగా నియమితులైన అలీఖాన్ ఓయూ కామర్స్ విభాగం హెడ్‌గా,
దరాయత్ ఉల్ మారిఫిల్ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.
ఈయన కరీంనగర్ జిల్లాకు చెందిన వారు. 2005-06 వరకు ఓయూ
లోని కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ కళాశాల ప్రిన్సిపాల్‌గా,
2006-08 వరకు కామర్స్ బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్‌గా పనిచేశారు. ఈ
వీసీల నియామకాలు హైకోర్టులో అపరిష్కృతంగా ఉన్న కేసు తుది
తీర్పునకు లోబడి ఉంటాయని జీవోలో సూచించారు. వీసీల నియా
మకానికి చేపట్టిన కొత్త విధానంపై ఏయూ, ఓయూ అధ్యాపకులు
కోర్టుకు వెళ్లిన విషయం తెలిసిందే. శ్రీకృష్ణదేవరాయ వర్సిటీ కొత్త
వీసీ నియామకానికి 28న ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారు.
ప్రస్తుతమున్న వాటికి తోడు త్వరలో మరిన్ని వర్సిటీల వీసీల పద
వులు ఖాళీ అవుతుండటంతో 17 వర్సిటీల వీసీల నియామకాలకు
సన్నాహాలు జరుపుతున్నట్లు ఉన్నత విద్యామండలి చైర్మన్ జయప్రకా
శ్‌రావు తెలిపారు. కొత్తగా చేపట్టనున్న వీసీ నియామకాలకు
ఇంటర్వ్యూ విధానాన్ని ఎత్తివేయాలని, జాతీయ స్థాయి నోటిఫికేష
న్‌ని యథాతథంగా కొనసాగించాలని నిర్ణయించినట్లు సమాచారం.